
శేరిలింగంపల్లిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తదితరులు


కొండాపూర్ కృష్ణవేణి స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శన


కొండాపూర్ 8వ బెటాలియన్‌లో జాతీయ పతాకావిష్కరణ



ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం

శేరిలింగంపల్లి జోన్ బృందం: భారత స్వాతంత్య్ర దినోత్సవాన్ని మంగళవారం శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో ఘనంగా నిర్వహించుకున్నారు. కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్, మాదాపూర్ సర్కిళ్ళ పరిధిలోని కాలనీలు, బస్తీలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. యూనివర్సిటీలు, జీహెచ్‌ఎంసీ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రాజకీయపార్టీల కార్యాలయాలు, ఇతర వ్యాపార, వాణిజ్య సంస్థలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు, పండ్లు, బిస్కెట్లు, పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ల కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు.

హెచ్‌సీయూలో 'దేశభక్తి బైక్ ర్యాలీ'

రాయదుర్గం: అఖిలభారత విద్యార్థి పరిషత్ హెచ్‌సీయూ శాఖ ఆధ్వర్యంలో దేశభక్తి బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఉదయం విద్యార్థులంతా జాతీయ జెండాలు, ఏబీవీపీ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు.

పటాన్‌చెరులో

పటాన్‌చెరు: పటాన్‌చెరు, రామచంద్రాపురం డివిజన్‌ల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు.అనంతరం మైత్రి స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్‌ను తిలకించారు. తెలంగాణ అభివృద్ధిని ప్రతిబింబించేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరినీ అలరించాయి. కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ రెడ్డి, పుష్ప నగేష్, మెట్టు కుమార్ యాదవ్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, డి.ఎస్.పి పురుషోత్తం రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సురేష్, గూడెం మధుసూదన్‌రెడ్డి ,పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


హెచ్‌సీయూలో.. వీసీ ప్రొఫెసర్ బీజేరావు


విద్యాంజలి స్కూల్‌లో..


గచ్చిబౌలి డివిజన్‌లో.. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి


ఖాజాగూడలో.. మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బీఆర్‌ఎస్ నాయకులు


శేరిలింగంపల్లిలో.. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రఘునాథ్‌యాదవ్ తదితరులు


ఉర్దూ విశ్వవిద్యాలయంలో.. వీసీ ప్రొఫెసర్ సయ్యద్ ఐనుల్ హసన్


గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో..


టెలికామ్‌నగర్‌లో ..


హైదర్‌నగర్‌లో బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు డా.కొరదాల నరేష్


పటాన్‌చెరు జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో .. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్, నాయకులు


శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం వద్ద.. జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీ రజనీకాంత్‌రెడ్డి, కార్పొరేటర్లు హమీద్‌పటేల్, నాగేందర్‌యాదవ్, అధికారులు


మాదాపూర్ డీసీపీ కార్యాలయంలో..


కొండాపూర్‌లోని సీఆర్ ఫౌండేషన్‌లో..సీపీఐ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి

క్లుప్తంగా

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు ప్రశంసాపత్రం



గచ్చిబౌలి: ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో అంకితభావంతో విధులు నిర్వహించినందుకు గాను రాయదుర్గం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

క్రీడాకారుడు తిలక్‌వర్మ తల్లిదండ్రులకు సన్మానం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): క్రికెట్ క్రీడాకారుడు తిలక్ వర్మ తల్లిదండ్రులను స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం భెల్ ఈడి వరదరాజన్ ఘనంగా సన్మానించారు. క్రికెట్ క్రీడాకారుడు తిలక్ వర్మ తండ్రి నాగరాజు భెల్ ఉద్యోగి. భారత్ క్రికెట్ టీంలో తిలక్ వర్మ ఎంపిక కావడంతో వారి తల్లిదండ్రులను సన్మానించినట్లు తెలిపారు.

డిగ్రీ కళాశాలలో బీబీఏ కోర్సు

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023–24 విద్యా సంవత్సరం నుండి బీబీఏ రిటైలింగ్ మేనేజ్‌మెంట్ (సెక్టార్ స్కిల్స్ కోర్సు) కోర్సును ప్రభుత్వం 60 సీట్లతో మంజూరు చేసిందని ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్‌చెరులో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పటాన్‌చెరు: గ్రామస్థాయిలో పనిచేస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు పేస్కేల్ అందించి వారిని వివిధ శాఖల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఎంపిక చేసిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో పటాన్‌చెరు నియోజకవర్గంలో వీఆర్‌ఏలుగా పనిచేసిన ఉద్యోగులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు, ఒప్పంద ఉద్యోగులు ఉండకూడదనే సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పదోన్నతి కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం పలువురు వీఆర్‌ఏలకు నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, ఎంపీపీలు దేవానందం, సుష్మా శ్రీ, జెడ్పీటీసీలు కుమార్ గౌడ్, సుప్రజ, కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్, సీనియర్ నాయకులు బాల్‌రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నాగేష్ కురుమ, షేక్‌హుస్సేన్, రాజేష్, రాజన్‌సింగ్, వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేష్, నియోజకవర్గ అధ్యక్షులు షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సూత్ర ఎగ్జిబిషన్ ప్రారంభం


ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన నటి తేజస్వీ మడివాడ, ఉమేష్ మద్యన్ తదితరులు

మాదాపూర్: ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేసిన వస్త్రాభరణాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో మూడురోజుల పాటు నిర్వహించనున్న సూత్ర ఎగ్జిబిషన్‌ను మంగళవారం నటి తేజస్వీ మడివాడ, నిర్వాహకుడు ఉమేష్ మద్యన్‌లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ డిజైనర్లు రూపొందించిన వస్త్రాభరణాలు అందుబాటులో ఉన్నాయన్నారు.వివాహాది శుభకార్యాలకు ప్రత్యేక డిజైన్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో పలువురు మోడల్స్ పాల్గొన్నారు.

దేశభక్తి గీతాలు.. భరతనాట్య ప్రదర్శన





మాదాపూర్: స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శిల్పారామంలో కళాకారులు దేశభక్తి గీతాలను, భరతనాట్యాంశాలను ప్రదర్శించారు. బెంగుళూరు నుంచి వచ్చిన ప్రముఖ భరతనాట్య కళాకారులు నాట్యగురువులు శారద వెంకట్, మంద స్మిత, ద్యుతి అశ్విన్, సిద్దిలు ప్రదర్శనలు ఇచ్చారు.

రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేకి

- ఏఐఓబీసీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్

రాయదుర్గం: తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీసీ వ్యతిరేకి అని ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ విమర్శించారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూలో ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యోగులందరిని ఒక్కతాటిపైకి తెచ్చి క్రియాశీలకంగా పనిచేశారని, శ్రీనివాస్‌గౌడ్‌పై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు తగదన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ


మాట్లాడుతున్న నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు టౌన్: ఎన్ఎంఆర్ యువసేన నిర్వహించే సేవా కార్యక్రమాలకు తాను అండగా ఉంటానని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామస్తుడు ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు సార లక్ష్మణ్ జన్మదినంను పురస్కరించుకుని ఈ ఏడాది ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ... జన్మదినం అంటే వేడుక కాదు ఏదో ఒక్కటి గ్రామానికి చేయాలని ఎన్ఎంఆర్ యువసేన సభ్యుడు ముందుకు వచ్చి ప్రతీ ఏడాది ఏదో ఒకటి చేయటం గర్వించదగ్గ విషయమని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ రెడ్డి, మల్లేష్, చిత్తరి ,లక్ష్మణ్, నాయకులు రమేష్, సత్యం,నిరంజన్, నాగ భూషణం, బలరాం, శ్రీశైలం, యువసేన సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హఫీజ్‌పేట్ : మదీనాగూడ, పాపిరెడ్డి సబ్‌స్టేషన్ల పరిధిలోని 11కేవీ ఫీడర్ల పరిధిలో చెట్లకొమ్మల తొలగింపు ప్రక్రియలో భాగంగా బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజేందర్ పేర్కొన్నారు.

◆ ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు హఫీజ్‌పేట్ ఫీడర్ పరిధిలో.. మదీనాగూడ విలేజ్, ప్రణామ్ హాస్పటల్ ఏరియా, మల్లన్న టెంపుల్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రాజేందర్ తెలిపారు.

◆ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు మార్కెట్ ఫీడర్ పరిధిలో ప్రేమ్‌నగర్ వెనకాల, రోలింగ్ మిడోస్, సీఎంతోట వైపు, 100 ఫీట్ రోడ్డు ఇరువైపులా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మియాపూర్‌లో..

మియాపూర్: మియాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని రెడ్డి కాలనీ ఫీడర్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు రెడ్డి కాలనీ, సాయి జ్యోతినగర్, శ్రీలా బృందావన్, శాంటియా స్కూల్, నిఖిల్ సాయి కృష్ణ అపార్ట్‌మెంట్, ఇన్నోవెన్స్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

గచ్చిబౌలిలో..

గచ్చిబౌలి: విద్యుత్ సంబంధిత మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గచ్చిబౌలి ఏఈ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పీజేఆర్ ఫీడర్ పరిధిలో.. టెలికాంనగర్, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఏపీహెచ్‌బీ కాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

కరోనా పరీక్షలు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఆరుగురికి కొవిడ్ ర్యాపిడ్ ఆంటీజన్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగిటివ్ వచ్చిందని నిర్వాహకులు మనోహర్ తెలిపారు.

హఫీజ్‌పేట్ డివిజన్ వార్డు కార్యాలయం అధికారుల వివరాలు...

హఫీజ్‌పేట్ : చందానగర్ సర్కిల్– 21 పరిధిలోని హఫీజ్‌పేట్ డివిజన్ వార్డు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండే జీహెచ్ఎంసీ అధికారుల వివరాలు....

వార్డు కార్యాలయం : హనుమాన్ టెంపుల్, హఫీజ్‌పేట్

హోదా	అధికారి పేరు	ఫోన్ నంబర్
ఏఎంసీ	సి.నాగరాజు	9989930299
ఇంజనీరింగ్	ఎస్.ప్రతాప్	7331189194
శానిటేషన్	సురేష్	9703933383
టౌన్‌ప్లానింగ్	కె.మధుకర్ రెడ్డి	9652783554
యూబీడీ	అనిత	6305430526
యూసీడీ	డి.రుక్మిణి,సీసీ	9849485481
ఎంటమాలజీ	రాజేష్ బాబు	9000231779
ఎలక్ట్రికల్	పి.రామ్మోహన్‌రావు	6309029543
	ఖలీల్	9848011810
వెటర్నరీ	డాక్టర్ అబ్దుల్ బాసిత్	8121041420
కంప్యూటర్ ఆపరేటర్	ఎన్.సౌజన్య	8500100015
టీఎస్‌పీడీసీఎల్	రాజేందర్, ఏఈ	9440813167
వాటర్‌వర్క్స్	యాదగిరి, మేనేజర్	9912904280
హెల్త్	డాక్టర్ శ్రీలేఖ	9640990444
	సునీత (హెచ్ఎస్)	9966850918